క్లుప్తంగా

భళా హన్విక్..



సమరయోధుల పేర్లు చెబుతున్న చిన్నారి హన్విక్ శ్రీరాం

విజయనగరం ఫూల్‌బాగ్ : పట్టణంలోని మహారాజా లేడీస్ రిక్రియేషన్ క్లబ్‌లో స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం పలు పోటీలు నిర్వహించగా.. తోటపాలెంనకు చెందిన రెండేళ్ల చిన్నారి హన్విక్ శ్రీరాం అద్భుత ప్రతిభ కనబరిచాడు. స్వాతంత్య్ర సంగ్రామంలో కీలకపాత్ర పోషించిన సమరయోధుల పేర్లు అనర్గళంగా చెప్పి అందరినీ ఆకట్టుకున్నాడు. దీంతో పలువురు చిన్నారిని అభినందించారు.

నార్తర్న్ సిర్కార్స్‌కు అవార్డు



ఉత్తమ అవార్డు అందుకుంటున్న నార్తర్న్ సిర్కార్స్ రెస్టారెంట్ యజమాని

విజయనగరం: స్వాతంత్య్ర దినోత్సవంలో భాగంగా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అందజేసిన ఉత్తమ అవార్డులకు నగరంలోని నార్తర్న్ సిర్కార్స్ (రోటో రెస్టారెంట్) ఎంపికైంది. మెరుగైన పరిశుభ్రత పాటించడంతో ఈ అవార్డు వరించింది. ఈ మేరకు కార్యాలయం ఆవరణలో గురువారం జరిగిన వేడుకల్లో కార్పొరేషన్ మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ మల్లయ్యనాయుడు చేతుల మీదుగా రెస్టారెంట్ యజమాని అవార్డు అందుకున్నారు.

కొవ్వాడ సర్పంచ్ దాతృత్వం

- సొంత నిధులు రూ. 12 లక్షలతో రహదారి, కల్వర్టుల నిర్మాణం



కల్వర్టు పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ రఘు

పూసపాటిరేగ : మండలంలోని కొవ్వాడ సర్పంచ్ కోట్ల రఘు దాతృత్వంతో గ్రామంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. రహదారి సౌకర్యం లేకపోవడంతో పొలాలకు వెళ్లడానికి రైతులు ఏళ్ల తరబడి ఇబ్బంది పడ్డారు. పొలాల్లో పండించిన పంటను ఇంటికి తీసుకురావడానికి కూడా చాలా ఇబ్బందులు పడేవారు. ఈ పరిస్థితుల్లో సర్పంచ్ రఘు తన సొంత నిధులు సుమారు 12 లక్షల రుపాయలతో కొవ్వాడ పొలాలలో గ్రావెల్ రహదారులు, కల్వర్టుల నిర్మాణం చేపట్టారు. నాలుగు రహదారులు, 12 కల్వర్టులు ఏర్పాటు చేసి రైతులకు ఆపద్బాంధవుడిగా నిలిచాడు. కోమటి చెరువుకు వెళ్లే రహదారి, చోడమ్మ అగ్రహారానికి పొలాల మీదుగా రహదారి, శిమ్మల వారి కళ్లాలకు రహదారి, శివాలయానికి వెళ్లే రహదారి, శ్మశానానికి రహదారి ఏర్పాటు చేశారు. కల్వర్టు పనులను తానే స్వయంగా పర్యవేక్షించి చేపడుతుండడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

కూటమి నాయకుల మధ్య కుమ్ములాట

- కొట్లాటకు దిగిన టీడీపీ, జనసేన నాయకులు

భోగాపురం: ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణ విషయమై టీడీపీ, జనసేన కూటమి నాయకుల మధ్య వివాదం చెలరేగింది. వివరాల్లోకి వెళితే...మండలంలోని పాత చెరుకుపల్లి గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సొంత భవనం లేకపోవడంతో అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో స్థల సేకరణ చేసి, భవన నిర్మాణానికి సిద్ధపడిన సమయంలో అప్పటి ప్రతిపక్ష నాయకులు అడ్డు తగలడంతో నిర్మాణం జరగలేదు. ప్రస్తుతం ఇదే భవనాన్ని మేము కడతామంటే.. మేము కడతామని టీడీపీ, జనసేన నాయకులు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో గురువారం గ్రామంలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవంలో అన్ని పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో వైఎస్సార్‌సీపీ సర్పంచ్ రిక్కా అప్పలనరసయ్య మాట్లాడుతూ.. ప్రస్తుతం పాఠశాలకు భవనం సమకూర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో స్థానిక నాయకులు భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. దీంతో పాఠశాలను మేము కడతామంటే.. మేము కడతామంటూ జనసేన, టీడీపీ పార్టీలకు చెందిన నాయకులు ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణలో జనసేనకు చెందిన నాయకులు గుజ్జు రామసూరప్పడు, గుజ్జు దుర్గాప్రసాద్, గుజ్జు వెంకటేష్‌లు.. టీడీపీ నాయకులు రిక్కా తోగులు రెడ్డి, రిక్కా ఆదినారాయణలపై కర్రలతో దాడి చేశారు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై సూర్యకుమారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు..

సమరయోధుల పోరాట బలం... త్యాగధనుల త్యాగఫలం.. వెరసి బ్రిటీష్ పాలకులపై ఎనలేని విజయం సాధించిన రోజు ఆగస్టు 15. మాతృభూమి స్వేచ్ఛ, స్వాతంత్య్రం కోసం అశువులు బాసిన సమరయోధుల దీక్ష, దక్షతలను స్మరించుకుంటూ వాడవాడలా స్వాతంత్య్ర దినోత్సవం గురువారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాతంత్య్ర దినోత్సవం విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోగా.. సమరయోధుల వేషధారణలు ఆలోచింపజేశాయి.

– విజయనగరం/నెల్లిమర్ల నెట్‌వర్క్



భోగాపురం: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి, తదితరులు



నెల్లిమర్ల రూరల్: ఒమ్మిలో జాతీయ జెండాతో ప్రత్యేక అలంకరణలో చిన్నారి మజ్జి శన్విక



డెంకాడ: ఏపీఎస్పీ బెటాలియన్‌లో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కమాండెంట్ మల్లికార్జున్, తదితరులు



విజయనగరం ఫోర్ట్: డాక్టర్ సంతోష్‌కుమార్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న కేంద్రాస్పత్రి సూపరింటిండెంట్ అప్పలనాయుడు



డెంకాడ: నాతవలస టోల్‌గేట్ వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి



విజయనగరం అర్బన్: స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జేసీ సేతు మాధవన్



పూసపాటిరేగ : విన్యాసాలు చేస్తున్న ఓక్‌ల్యాండ్ విద్యార్థినులు



నెల్లిమర్ల: ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు



నెల్లిమర్ల రూరల్: ఒమ్మిలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు



విజయనగరం అర్బన్: కేంద్రియ గిరిజన యూనివర్సిటీ ప్రాంగణంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న వీసీ ప్రొఫెసర్ టీవీ కట్టిమణి



పూసపాటిరేగ పాఠశాలలో చిన్నారుల విన్యాసాలు



విజయనగరం: కోరుకొండ సైనిక్ స్కూల్‌లో విద్యార్థుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న గ్రూప్ కెప్టెన్ శాస్త్రి, తదితరులు



విజయనగరం అర్బన్: జేఎన్‌టీయూ జీవీలో స్వాతంత్య్ర వేడుకల్లో పాల్గొన్న ఇన్‌చార్జ్ వీసీ డి. రాజ్యలక్ష్మి, ప్రొఫెసర్ జయసుమ, తదితరులు

అందరి సహకారంతో నగర అభివృద్ధి..

- నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి

విజయనగరం: అందరి సహకారంతో నగర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎంతోమంది త్యాగధనుల ఆత్మార్పణ ఫలితంగా సిద్ధించిన స్వాతంత్య్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రతిఒక్కరూ ఆదర్శప్రాయంగా తీసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ నుంచి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. 5 కోట్ల రూపాయలతో చెరువులను సుందరీకరించామన్నారు. రెండున్నర కోట్ల రూపాయలతో ప్రధాన జంక్షన్‌లను సుందరంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు 4.20 కోట్ల రూపాయలతో వాటర్ ట్యాంకులను నిర్మించి ప్రజలకు రోజూ విడిచి రోజు నీటిని అందిస్తున్నామని చెప్పారు. 63 కోట్ల రూపాయలతో నీటి పంపిణీ విధానాన్ని మరింత మెరుగ్గా చేపట్టనున్నట్లు తెలిపారు. అంటు



చిన్నారులకు మిఠాయిలు పంచిపెడుతున్న నగర మేయర్, డిప్యూటీ మేయర్

వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. వేడుకలలో డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ శెట్టివీరవెంకట రాజేశ్వరరావు, కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ తిరుమలరావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులకు సేవా పతకాలు





రాష్ట్ర డీజీ డిస్క్ కమెండేషన్ డిస్క్ అవార్డులు తీసుకుంటున్న హెచ్‌సీ దివ్యజ్యోతి, ఏఎస్సై వై.పైడితల్లి, ఏఆర్ హెచ్‌సీ ఆర్. సునీల్‌కుమార్, నాగరాజు,ఏఎస్సై ఎం.లక్ష్మీనాయుడు, సీహెచ్ వెంకటేష్, హెచ్‌సీ ఎం. ప్రకాశరావు, ఎన్.సత్యనారాయణ, పీసీ కె.త్రినాథరావు, పీసీ పి. లక్ష్మణరావు, పీసీ ఎం.భానోజీరావు, కె. వాసుదేవరావు

విజయనగరం క్రైమ్: ఉగాది – 2024 సంవత్సరానికి గాను జిల్లా పోలీస్ శాఖలో విశిష్టమైన సేవలందించిన పోలీసులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సేవా పతకాలను ప్రకటించింది. వాటిని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవంలో ప్రదానం చేశారు. అదేవిధంగా 2022 సంవత్సరానికి గాను రాష్ట డీజీ కమెండేషన్ డిస్క్ అవార్డులను కూడా అందజేశారు.

అవార్డులు పొందిన వారి వివరాలు..

పోలీస్ సేవా పతకాలు పొందిన వారిలో ఏఆర్ హెచ్‌సీ ఆర్.సునీల్‌కుమార్, పూసపాటిరేగ పీసీ కె.వాసుదేవరావు, జామి ఉమెన్ పీసీ జి.బంగారమ్మ ఉన్నారు. 2022 రాష్ట డీజీ డిస్క్ కమెండేషన్ అవార్డులు పొందిన వారిలో గతంలో పనిచేసిన దిశా డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు, టూటౌన్ ఏఎస్సై వై.పైడితల్లి, రాజాం ఏఎస్సై ఎం.లక్ష్మీనాయుడు, ఎస్‌బీ ఏఎస్సై ఎస్.నాగరాజు, మహిళా పీఎస్ హెచ్‌సీ పి.దివ్యజ్యోతి, విజయనగరం హెచ్‌సీలు ఎం.ప్రకాశరావు, ఎస్.సత్యనారాయణ, పీసీలు కె.త్రినాథరావు, సీహెచ్ వెంకటేష్ బొబ్బిలి పీసీ పి.లక్ష్మణరావు, చీపురుపల్లి పీసీ ఎం.భానోజీరావు ఉన్నారు.

సేవలతోనే గుర్తింపు



విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్ఐ మాధురికి ప్రశంసాపత్రం అందచేస్తున్న ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఎంపీపీ కల్యాణి, తదితరులు

- ఎమ్మెల్యే లోకం నాగమాధవి

పూసపాటిరేగ : విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ఆమె ప్రశంసాపత్రం, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంకితభావంతో సేవలు అందించినప్పుడు ప్రజల మన్ననలు పొందగలమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మహంతి కల్యాణి, తహసీల్దార్ తాడ్డి గోవింద, ఎంపీడీఓ ఎం. రాధిక, ప్రజాప్రతినిధులు మహంతి శ్రీనివాసరావు, ఎంవీజీ శంకరరావు, ఎస్. సత్యనారాయణరాజు, పి.సన్యాసినాయుడు, మహంతి శివ, టి. సీతారాం, మహంతి లక్ష్మణరావు, ఎం.భోగేస్, పి.లక్ష్మీనాయుడు, పీడీఏ ప్రసాద్, పాల్గొన్నారు.

సేవా పురస్కారాలు

భోగాపురం: మండలంలోని వివిధ శాఖలలో పనిచేసే అధికారులు, సిబ్బందికి మండల పరిషత్ అధ్యక్షురాలు ఉప్పాడ అనూషారెడ్డి ప్రశంసాపత్రాలు, అవార్డులు అందజేశారు. పోలిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి తిరుపతిస్వామి, ఎంఈఓ రమణమూర్తి, మండల వ్యవసాయ శాఖాధికారి వి. హరి



ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి

కృష్ణ, ఈఓపీఆర్‌డీ సురేష్, పశువైద్యాధికారి కమలకుమారి, సీనియర్ అసిస్టెంట్ హేమసుందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ఎల్. శివప్రసాద్‌యాదవ్, భవానీ, సీహెచ్ వెంకటరమణ, ఎ. త్రినాథ్, రాజారావు, పంచాయతీ కార్యదర్శులు సంతోష్‌కుమార్, రమణమ్మ, జి. రామారావు, జయలక్ష్మి, వీఆర్వోలు కె. రామారావు, పి. ఉషారాణి, సచివాలయ సిబ్బంది భూపతి పృథ్వీరాజ్, పావని, రేణుక, నవాజ్‌షరీఫ్, పి. రాధా, జె. హాలిని, వినోద్‌కుమార్, రేఖరాణి, ఓఎస్ శ్రీనివాసరావు, పైడినాయుడు, వీఓఎలు దుబ్బక మంగమ్మ, పిడుగు పార్వతి, పారిశుధ్య కార్మికులు సి. ఈశ్వరరావు, ఆర్. రమణ, జి. రాము అవార్డులు అందుకున్నారు.

సమరయోధుల త్యాగాలు మరువద్దు..

- ఎస్పీ వకుల్ జిందాల్

విజయనగరం క్రైమ్: స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను మరువద్దని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. పోలీస్ సంక్షేమ ఆంగ్ల పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం ఆర్మ్‌డ్ రిజర్వ్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని సాయుధ బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ముఖ్య అతిథిగా పాల్గొని సాయుధ బలగాల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అదేవిధంగా పీటీసీలో నిర్వహించిన కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపాల్ టి. ఆనందరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎంఎం.సోల్మన్, ఏఆర్ డీఎస్పీ యూనివర్స్, విజయనగరం డీఎస్పీ ఆర్.గోవిందరావు, డీటీసీ డీఎస్పీ ఎం.వీరకుమార్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్



చిన్నారులకు స్వీట్లు అందజేస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్